సాక్షి తిరుపతి

ఆదివారం । 17 । డిసెంబర్ । 2023



జనరంజకంగా జగనన్న పాలన

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తుడా చైర్మన్ తెలిపారు. - 8లో



సురభి నాటక మహోత్సవం

తిరుపతి ఎస్వీయూలో శనివారం ఘనంగా సురభి నాటక మహోత్సవం నిర్వహించారు. - 8లో



వైభవంగా శ్రీవాణి వార్షికోత్సవం

శ్రీవాణి సాహిత్య వేదిక ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం శ్రీసిటీలో వైభవంగా నిర్వహించారు. - 8లో

న్యూస్‌రీల్

నేటి నుంచి 'కోన'లో తిరుప్పావై



పెంచలకోన ఆలయం

రాపూరు : పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం నుంచి ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి సుప్రభాతం బదులు తిరుప్పావై పఠనం చేపట్టనున్నట్లు ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జనవరి 14వ తేదీ వరకు తిరుప్పావై ఉంటుందన్నారు. ఆదిలక్ష్మిదేవి ఆలయం వెలుపల 100 మొక్కలు నాటినట్లు వెల్లడించారు.

రేషన్ షాపుల్లో రాగుల పంపిణీ



రాజా రఘువీర్, పౌరసరఫరాల అధికారి

తిరుపతి అర్బన్ : జిల్లాలోని రేషన్ షాపుల్లో కార్డుదారులకు బియ్యంతోపాటు కేజీ చొప్పున రాగులు పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల జిల్లా అధికారి రాజా రఘువీర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డీలర్లు ఈ మేరకు కార్డుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నాణ్యమైన రాగులు అందిస్తున్నట్లు వెల్లడించారు.



అభివాదం చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే వెంకటే గౌడ



పలమనేరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేషజనవాహిని



బస్సుయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సామాజిక నీరాజనం

- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన బస్సుయాత్ర
- వర్షం వచ్చినా కట్టుకదలని జనం
- స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు
- అడుగడుగునా అపూర్వ స్వాగతం

పట్టుసీమ జనసీమగా మారింది. టవర్‌క్లాక్ కూడలి జనసంద్రమైంది. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు దారి పొడవునా అపూర్వ స్వాగతం లభించింది. సంక్షేమ ఫలాలు పొందినవారంతా స్వచ్ఛందంగా తరలివచ్చి, డిప్యూటీ సీఎంలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా సాగుతున్న జగనన్న పాలన మళ్లీ కావాలంటూ నినాదాలు చేశారు. బడుగు వర్గాలకు ప్రభుత్వం చేసిన మంచిని వక్తలు వివరిస్తుంటే.. తమ బతుకుల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. మొత్తంగా పలమనేరులో జరిగిన బస్సుయాత్రలో సామాజిక సాధికారిత ప్రతిధ్వనించింది.

పలమనేరు/చిత్తూరు: పలమనేరులో జరిగిన సామాజిక, సాధికార బస్సుయాత్రకు నియోజక వర్గం నలువైపుల నుంచి జనం భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు, స్థానిక నేతలు తొలుత గంగవరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఆ తరువాత గంగవరం నుంచి వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా పలమనేరులోని టవర్‌క్లాక్ వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో డిప్యూటీ సీఎంలు అంజాద్ బాషా, నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరామ్, పార్లమెంటు సభ్యుడు ఎన్ రెడ్డెప్ప, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, రమేష్ యాదవ్, డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు పెద్దపీట

డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ మైనారిటీలకు పెద్దపీట వేసింది జగనన్న ప్రభుత్వంలోనే అన్నారు. మరో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత మంచి జరుగుతున్నా చంద్రబాబు, పచ్చమీడియాకు కనిపించడం లేదన్నారు. 'నా తలరాతను నా తల్లిదండ్రులు, బ్రహ్మ కూడా మార్చలేదు. ఓ బీసీకి మంత్రి పదవి ఇచ్చి, నా రాతను మార్చింది జగనన్నే'. అని మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల సునామీ కొనసాగుతోందని, బీసీలకు సగం పదవులిచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నీతిలేని వ్యక్తులే సీఎంను విమర్శిస్తున్నారని ఎంపీ రెడ్డెప్ప తెలిపారు.



బస్సుయాత్రలో వాహనాల కాన్వాయ్

పలమనేరులో రూ.2,200 కోట్లతో అభివృద్ధి

ఒక పలమనేరులోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని నేతలు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో సమరోత్సాహం

పలమనేరులో జరిగిన సామాజిక, సాధికార బస్సుయాత్ర నియోజకవర్గంలోని పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. అన్ని మండలాల నుంచి స్వచ్ఛందంగా జనం 25 వేల మందికి పైగా బస్సుయాత్రకు హాజరయ్యారు. మరో ఐదువేల మంది స్థలం లేక చుట్టుపక్కలు ఉండాల్సి వచ్చింది. భారీ ర్యాలీ విజయవంతమైంది. వర్షం కాసేపు అడ్డంకిగా మారిన జనం కట్టుకదలకుండా విజయవంతం చేశారు. సభను విజయవంతం చేసిన ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శులు కృష్ణమూర్తి, మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, అశ్వర్థనాయక్ పాల్గొన్నారు.



అభిమానుల కోలాహలం

కనువిందుగా 'పిల్లల పండుగ'

తిరుపతి కల్చరల్ : తిరుపతిలోని ఎస్‌పీజేఎన్‌ఎం హైస్కూల్‌లో శనివారం పిల్లల పండుగకు శ్రీకారం చుట్టారు. రోటరీ క్లబ్ సహకారంతో తిరుపతి బాలోత్సం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు కొనసాగనున్న వేడుకను టీటీడీ బోర్డు చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. ముందుగా నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలని కోరారు. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు విద్యతోపాటు మానవీయ విలువలను నేర్పించాలని సూచించారు. భావి పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు బాలోత్సవం నిర్వాహకులు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందులో పాల్గొడం వ్యక్తిగతంగా తనకు ఎంతో ఆనందంగా ఉందని వివరించారు. మేయర్ శిరీష మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ రాణించాలని కోరా. రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఓటమికి కుంగిపోకుండా, విజయానికి పొంగిపోకుండా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఐదు వేదికల ద్వారా సుమారు 29 అంశాలలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వంద పాఠశాలలకు చెందిన సుమారు ఐదు వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గీత, ఎంఈఓలు బాలాజీ, భాస్కర్ నాయక్, బాలోత్సవం కమిటీ ప్రతినిధులు మల్లారపు నాగార్జున, బండి మధుసూదనరెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, వేదికపై మేయర్ శిరీష

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. శుక్రవారం 71,037 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేనివారికి 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

జనరంజకంగా జగనన్న పాలన



సభకు హాజరైన జనం




మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట : జనరంజకంగా.. చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ, చిట్టేచెర్ల, దీన్‌దార్లపల్లె, భాకరాపేట పంచాయతీల్లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా సచివాలయాల్లో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. పంచాయతీల కూడళ్లలో పార్టీ జెండాలన ఎగురవేశారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు తెరతీసినా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఎవ రూ సాటిరారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, ప్రజలకు అందించి సాయం చిరస్మరణీయమని కొనయాడారు. ఒక్క ఈ నాలుగు పంచాయతీల్లోనే సుమారు రూ.24.86 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సభలకు హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలతో కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందని మోహిత్‌రెడ్డి వెల్లడించా రు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్ఫూర్తి తో రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన స్థాయిలోనే సేవలందిస్తానన్నారు. రాబో యే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు స్వరూప, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు ఖదీర్‌అహ్మద్, డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, సర్పంచ్‌లు భూపాల్, విజయ్‌కుమార్, ఖుర్షీద్‌బీ, రోజారాణి, ఎంపీడీఓ దేవేంద్రబాబు పాల్గొన్నారు.

ఎస్పీకి సిల్వర్ డిస్క్ మెడల్







డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా మెడల్స్ అందుకుంటున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ ప్రసాద్ రాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్

తిరుపతి క్రైం: తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డికి సిల్వర్ డిస్క్ మెడల్ వరించింది. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మెడల్ అందుకున్నారు. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ ప్రసాద్‌రాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు కూడా సిల్వర్ డిస్క్ మెడళ్లు దక్కాయి. జిల్లా వ్యాప్తంగా 36 గ్రామాలలో సారా నియంత్రించడంలో జిల్లా ఎస్పీ కృషి చేశారు. అలాగే ఎర్రచందనం, మాదకద్రవ్యాలు అక్రమరవాణాను అడ్డుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు. మొబైళ్ల రికవరీ, దొంగతనాలను అదుపు చేయడంలోనూ ఆయన ప్రధాన భూమిక పోషించారు.

ఘనంగా సురభి నాటక మహోత్సవం

తిరుపతి సిటీ: ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో శనివారం ఘనంగా సురభి నాటక మహోత్సవం నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ ఎఫైర్స్, తిరుపతి నందనం అకాడమీ, హైదరాబాద్‌కు చెందిన సురభి టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రాచీన నాటకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఎస్వీయూ కల్చరల్ శాఖ ప్రధాన భూమిక పోషించడం సంతోషకరమన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన సురభి నాటక సంస్థ సుమారు 60మంది కళాకారులతో జై పాతాలభైరవి, మాయాబజార్ నాటకాలను ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. ప్రొఫెసర్ బీవీ మురళీధర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కల్చరల్ అడ్వైజర్ కేఎమ్ భాను, నందనం అకాడమీ ఫౌండర్ డాక్టర్ పి.వివేక్, సురభి అకాడమీ డైరెక్టర్ ఎస్.సంతోష్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవాణి ప్రథమ వార్షికోత్సవం

– కవయిత్రి తరిగొండ వెంగమాంబకు ఘన నివాళి

సత్యవేడు: శ్రీసిటీలోని ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్వీబీసీ చానల్ చైర్మన్ డాక్టర్ సాయికృష్ణ యాచేంద్ర, టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య భూమన కుసుమకుమారి, వెంగమాంబ రీసెర్చ్ స్కాలర్ గంధం శంకర్రావు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. వీరికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం తరిగొండ వెంగమాంబ జీవిత విశేషాలు, శ్రీవారిపై ఆమె సాహిత్యం, విశిష్టశైలిని భూమన్, భూమన కుసుమకుమారి, శంకర్రావు వివరించారు. స్థానిక బిజినెస్ సెంటర్‌లో నిర్వహించిన భక్తి సాహిత్య స్వరాంజలి సాహిత్య ప్రియులను ఆకట్టుకుంది. వెంగమాంభ రచనలపై డా.యాచేంద్ర సర్వరకల్పన చేసిన 'ఆడినే శివుడాడినే', 'ఏమి తవము చేసివమ్మా', 'ఆడినే బాలకృష్ణుడు ఆడెనే' తదితర పాటలను యువగాయకులు మల్లాది అనూష, పవిత్ర, శివ శ్రవణ్, నరేష్ రాగయుక్తంగా ఆలపించారు. శ్రీసిటీ మేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ద్వారా ఏడాదిగా నిర్వహిస్తున్న వివిధ భక్తిమయ, సంగీత, సాహిత్య ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని వివరించారు.



భూమన కుసుమకుమారిని సన్మానిస్తున్న శ్రీసిటీ ఎండీ

26 వరకు ఆర్టీసీ స్థలాల లీజుకు దరఖాస్తులు

తిరుపతి అర్బన్ : జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేట, పుత్తూరు ఆర్టీసీ డిపోల పరిధిలోని ఖాళీ స్థలాలను 15ఏళ్ల పాటు లీజుకు ఇవ్వనున్నట్లు ఇన్‌చార్జి ఈడీ చెంగల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. 27వ తేదీన కడప ఈడీ కార్యాలయం వద్ద టెండర్లు ఖరారు చేయనున్నట్లు వివరించారు. ఈ మేరకు .ఈ నెల 19వ తేదీన తిరుపతి డీపీటీఓ కార్యాలయంలో లీజు స్థలాల కేటాయింపులపై వ్యాపారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

వారంలో చెరువులకు చేప పిల్లలు



నాగరాజు, మత్స్యశాఖ జిల్లా అధికారి

తిరుపతి అర్బన్ : జిల్లాలోని చెరువుల్లో చేప పిల్లలను వదిలేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మత్స్యశాఖ జిల్లా అధికారి నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముందుగా సొసైటీ చెరువుల్లో చేప పిల్లలను వదులుతామని, రెండు వారాల వ్యవధిలో ఇతర చెరువుల్లోనూ వదిలేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

తిరుపతి క్రైం : గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా అధికారి రాజేంద్ర ఆదేశించారు. శనివారం తిరుపతిలోని పోలీస్ అతిథిగృహంలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సారా తయారీ, విక్రేతలపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, వారికి ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. యువత మత్తుకు బానిసలుగా మారకుండా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజేంద్ర

ఎస్వీయూలో అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సురేంద్రనాథ్‌రెడ్డి

తిరుపతి సిటీ : ఎస్వీయూలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో అంతర్ కళాశాల మెన్ క్రికెట్ టోర్నీ శనివారం ప్రారంభించారు. వర్సిటీ పాలకమండలి సభ్యులు, సీకామ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు, క్రీడలపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. క్రీడారంగంలో రాణిస్తే మంచి భవిష్యత్‌తో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సూచించారు. ఎస్వీయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎం.శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ఎస్వీయూ పరిధిలోని సుమారు 12 కళాశాలల నుంచి క్రికెట్ జట్లు పాల్గొంటున్నట్లు వివరించారు.